## సివిల్ జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు


జడ్జికి బొకే అందజేస్తున్న న్యాయవాదులు

నర్సంపేట, మే 1: పట్టణంలోని కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నూతనంగా వచ్చిన అంకిత్ సర్వను బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు న్యాయవాదులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కోడిదెల సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జడ్జికి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంకిత్ సర్వ మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తండా సారంగపాణి, తొగరు నర్సింహారెడ్డి, కొమ్ము రమేశ్‌యాదవ్, పుట్టపాక రవి, నారగోని రమేశ్, సిలువేరు కిరణ్, ఠాకూర్ సునీత, అంబటి రాజ్‌కుమార్, బొట్ల పవన్, ఉపాధ్యక్షుడు కొంగరి రాజు, కోశాధికారి దాస్యం రంగనాథ స్వామి, ఈసీ మెంబర్స్ కంసాని అశోక్, ప్రభాకర్, రమేశ్, వీరేశ్, స్రవంతి, సురేశ్ పాల్గొన్నారు.

## వధూవరులకు ఎర్రబెల్లి ఆశీర్వాదం


ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, మే 1 : మండలంలోని శివరామపురానికి చెందిన పెండోట నాగమణి-శ్రీనివాసాచారి కుమార్తె పెండోట యశస్విక-మణికంఠాచారి వివాహంతోపాటు తిర్మలాయపల్లి మాజీ సర్పంచ్ వశపాక కుమారస్వామి కుమారుడు అనిల్‌కుమార్-నిత్యల వివాహ వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు.

## బాధితులకు పరుపాటి చేయూత


బాధితులకు నిత్యావసరాలు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి, మే 1 : మండల కేంద్రానికి చెందిన బ్యాండ్ మాస్టర్ మహ్మద్ మైనొద్దీన్, యాదవ కాలనీకి చెందిన చిన్నాల సోమయ్య, మండలంలోని రాగన్నగూడెం గ్రామానికి చెందిన సరికొండ ముకుందారెడ్డి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం, వంట నూనె, నిత్యావసర వస్తువులు అందజేశారు. అలాగే, సన్నూరుకు చెందిన మడిపెద్ది పూలమ్మ, వడ్ల సోమయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి ఆర్థికసాయం అందజేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

చెన్నారావుపేట, మే 1 : మండలంలోని ఉప్పరపల్లికి చెందిన గుండ్లపెల్లి అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్‌రెడ్డి పరామర్శించి, గ్రామంలో సేకరించిన రూ.89వేల నగదును అందజేశారు. పులి దేవేందర్ ముదిరాజ్, మాటూరి కొమురయ్య, సాంబయ్య, శ్రీనివాస్, రమేశ్, కార్తీక్, ఏడుగుల వేణు, విజేందర్, నాగరాజు, వెంకన్న, మధు, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, రాములు, ఐలయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ఉచిత కంప్యూటర్ శిక్షణ**
★ఉచిత కంప్యూటర్ శిక్షణ (Tally, PGDCA) విద్యార్థి కంప్యూటర్స్, డాల్ఫిన్ హోటల్ గల్లీ, వరంగల్ చౌరస్తా, వరంగల్. T&C Apply.
NTW-6585

**పాస్‌పోర్ట్ పోయినది**
★నేను, బసికె విజయ్‌కుమార్ S/o బసికె రత్నం నా యొక్క పాస్‌పోర్ట్ 2025 ఏప్రిల్ 20న లేబర్ కాలనీ నుండి వరంగల్ రైల్వే స్టేషన్ వెళుతుండగా దారిలో ఎక్కడో పడిపోయినది. నాపాస్‌పోర్ట్ నెం. J5092952 గల పాస్‌పోర్టు ఎవరికి అయిన దొరికితే నా ఫోన్ నెం. 9849776722 లలో సంప్రదించగలరని ప్రార్థన.
NTW-000

**పాస్‌పోర్ట్ పోయినది**
★నేను, మాదారపు రవికుమార్ S/o రామచంద్రయ్య R/o ఇ.నెం. 2-9-137/9/1, వికాస్‌నగర్, హన్మకొండ. పాస్‌పోర్ట్ నెం. F9896715 గల పాస్‌పోర్టు ఇళ్లు షిఫ్టింగ్ చేస్తుండగా కుడా కాలనీ ఏరియాలో పోయినది. నా పాస్‌పోర్టు ఎవరికి అయిన దొరికితే నా ఫోన్ నెం. 8008976649 కు సంప్రదించగలరు.
NTW-000

**PLOT FOR SALE**
★యాదాద్రికి సమీపంలో RRRకి దగ్గరలో మోత్కూర్ రోడ్ చీమలకొండూరు గ్రామంలో ఫార్మ్‌ల్యాండ్‌లో ప్లాట్స్ అమ్మబడును. Sq.yd.: 3,999/- మాత్రమే. వివరాలకు: 7989747927.
NT-330890

**CHANGE OF NAME**
I, ITIGI MANIK PRASAD R/o. H.No. 2-6-847, LIG 32/12, AP Housing Board Colony, Nakkalagutta, Hanamkonda, Hanumakonda Dist - 506001 T.G. Changed my name from ITIGI MANIKYA PRASAD to ITIGI MANIK PRASAD for all purposes.

**CHANGE OF NAME**
I, VAINALA KAVITHA R/o. H.No. 3-107, Shyampet Village, Shyampet Mandal, Hanumakonda Dist - 506319 T.G. Changed my name from KOTHAPELLY ARUNA to VAINALA KAVITHA for all purposes.

**CHANGE OF NAME**
I, SHAMALA RAMESH @ SAMALA RAMESH S/o Veeraiah, R/o. H.No. 4-17, Kothaguda Village and Mandal, Mahabubabad Dist - 506391 T.G. Changed my name from SHAMALA @ SAMALA RAMESH to SHAMALA RAMESH @ SAMALA RAMESH for all purposes.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565


ఖిలావరంగల్ : ఎర్రజెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ఉమ


వర్ధన్నపేట : జెండా ఆవిష్కరిస్తున్న భవన నిర్మాణ కార్మికులు


కరీమాబాద్ : నినాదాలు చేస్తున్న పలు సంఘాల నాయకులు


వరంగల్ చౌరస్తా : సీకేఎం హాస్పిటల్‌లో..

# ఘనంగా మేడే వేడుకలు

- వాడవాడలా ఎగిరిన ఎర్ర జెండాలు
- అమర వీరులను స్మరించుకున్న కార్మికులు
- కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కార్మికులు, వివిధ పార్టీల నేతలు, పలు సంఘాల నాయకులు ఎర్రజెండాలను ఆవిష్కరించారు. చికాగో కార్మిక అమరులను స్మరించుకున్నారు. పలు చోట్ల ఎర్రజెండాలతో కార్మికులు ర్యాలీలు నిర్వహించారు. లక్ష్మీపురంలోని మోడల్ కూరగాయల మార్కెట్‌లో మంత్రి కొండా సురేఖ, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, రాష్ట్ర నాయకురాలు నల్లా భారతిరెడ్డి జెండాలు ఆవిష్కరించారు.

**- నమస్తేతెలంగాణ నెట్‌వర్క్**


కాశీబుగ్గ :కూరగాయల మార్కెట్‌లో జెండా ఆవిష్కరిస్తున్న మంత్రి సురేఖ


నర్సంపేట : జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు


నెక్కొండ : లక్ష్మయ్య స్మారకస్తూపం వద్ద..


ఖానాపురం : జెండా ఎగురవేస్తున్న హమాలీ నాయకులు


దుగ్గొండి : జెండా ఆవిష్కరిస్తున్న కార్మిక నాయకులు


నల్లబెల్లి : మేడపల్లి గ్రామంలో..


సంగెం : జెండాను ఎగురవేస్తున్న కార్మిక నాయకులు


గీసుగొండ : మండల కేంద్రంలో


రాయపర్తి : మైలారంలో


పోచమ్మమైదాన్ : కొత్తవాడలో

## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

గీసుగొండ, మే 1 : చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందాడు. సీఐ మహేందర్ కథనం ప్రకారం.. గొర్రెకుంటకు చెందిన కటుకూరి యాకయ్య (69) అంబర్ గుట్కా వేసుకున్న మత్తులో ఇంట్లో ఉన్న ఎండ్రీన్ గుళికలు మింగాడు. గమనించిన కుమారుడు సురేశ్ అతడిని వెంటనే 108 ద్వారా ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**గుర్తుతెలియని వ్యక్తి..**

రాయపర్తి : రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుర్తు తెలియని వ్యక్తి ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. ఎస్సై కొంగ శ్రవణ్‌కుమార్ కథనం ప్రకారం.. ఈ నెల 17న శివారామాపురం వద్ద జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు గాయపడగా స్థానికులు ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ మృతిచెందాడు. అతడికి సుమారు 40-50ఏళ్ల వయసు ఉంటుందని, మృతదేహాన్ని మార్చూరీలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు.

## ఆటోలు ఢీకొని పలువురికి గాయాలు

చెన్నారావుపేట, మే 1: ప్రయాణికులతో వెళ్తున్న రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీ కొనగా పలువురికి గాయాలైన ఘటన చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. చెన్నారావుపేటకు చెందిన ఆటో నర్సంపేట నుంచి ప్రయాణికులతో వస్తుండగా నెక్కొండ నుంచి ప్రయాణికులతో మరో ఆటో నర్సంపేటకు వస్తుండగా పాతముగ్దుంపురం శివారులో అవి ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో చెన్నారావుపేటకు చెందిన రాజమ్మతో పాటు జల్లి గ్రామానికి చెందిన మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలిసిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను నర్సంపేట ఏరియా దవాఖానకు తరలించారు.

## క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలి

ఖానాపురం : విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని ఎంఈవో శ్రీదేవి సూచించారు. అశోక్‌నగర్ జడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన వేసవి అథ్లెటిక్స్ శిక్షణ క్యాంపును ఆమె గురువారం ప్రారంభించారు.కార్యక్రమంలో ఈసాల లక్ష్మయ్య, గట్టి సారంగపాణి, క్రీడల అధికారి సత్యవాణి, యాట రవికుమార్, శేఖర్ యాదవ్, కిరణ్‌యాదవ్ పాల్గొన్నారు.

## క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ డాక్టర్ సత్యశారద**


కాశీబుగ్గ : క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న కలెక్టర్

కాశీబుగ్గ, మే 1 : వేసవి ఉచిత క్రీడా శిబిరాలను చిన్నారులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాలను గురువారం ఓసిటీ స్టేడియంలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 1 నుంచి జూన్ 6 వరకు శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 10 గ్రామీణ ప్రాంతాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కోచ్‌లకు క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఎస్‌డీవో సత్యవాణి, తహసీల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.

**వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలి**

ఖిలావరంగల్ : జిల్లాలో ఈ నెల 5 నుంచి 20 వరకు వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 50 పాఠశాలు వేసవి శిక్షణకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రతి శిబిరంలో 100 మంది విద్యార్థులకు రోజు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు శిక్షణ అందించాలన్నారు. గ్రామాల్లోని శిబిరాలను ఎక్కువ మంది పిల్లలు హాజరయ్యేలా కార్యదర్శులు, ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, డీఈవో జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు**

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం వరంగల్ కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో డీసీపీ అంకిత్‌కుమార్‌తో కలిసి జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లో నిఘా పటిష్టం చేయాలన్నారు.సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఏసీపీలు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ డైరీని ఆవిష్కరిస్తున్న నేరెళ్ల రాజు

## కార్మికుల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

కాశీబుగ్గ, మే 1 : కార్మికుల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమని వర్ధన్నపేట డివిజన్ల ఫోరం కన్వీనర్ నేరెళ్ల రాజు అన్నారు. గురువారం 3వ డివిజన్ కొత్తపేటలో మేడే సందర్భంగా జెండా ఎగురవేశారు. అనంతరం మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసంపెల్లి సంజీవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ డైరీని నేరెళ్ల రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో నాయకులు బొచ్చు రాజు, ఇసంపెల్లి శ్రీనివాస్, మేకల సుధాకర్, చెన్నమల్ల బద్రి, ఇసంపల్లి దాసు, సోనబోయిన కుమారస్వామి, నూతి తిరుపతి, ఇందూరి నరేందర్, ఎండీ ఖాజాబాషా, ముప్పిడి వీరస్వామి, నాగేశ్వరరావు, ప్రతాప్‌రెడ్డి, ఐలయ్య పాల్గొన్నారు.

## గంగదేవిపల్లిలో గ్రామ సభ

గీసుగొండ, మే 1 : ఆదర్శ గ్రామ పంచాయతీ గంగదేవిపల్లిలో రెండు రోజులుగా తాగునీటి సరఫరాకు వెళ్లే విద్యుత్ లైన్ తొలగించడంపై రగడ జరుగుతున్న నేపథ్యంలో గురువారం గ్రామ ప్రత్యేక అధికారి తహసీల్దార్ రియాజుద్దీన్ అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్‌ను పంచాయతీకి అప్పగిస్తే అందుకయ్యే నిర్వహణ ఖర్చులతో పాటు కరెంటు బిల్లులను గ్రామ పంచాయతీ చెల్లిస్తుందన్నారు. కమిటీ సభ్యులు ఆలోచించి తమ నిర్ణయాన్ని 20 రోజుల్లోగా తెలియజేయాలన్నారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి కనెక్షన్ ఇప్పిస్తానని తెలిపారు. అలాగే, గ్రామ పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించేలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కార్యదర్శి సునీత, ఆర్ శ్రీధర్, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాజమౌళి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మొండ్రాయి విద్యార్థులు


బీ లక్ష్మీప్రసన్న


జీ చిన్ను

సంగెం, మే 1 : రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు మొండ్రాయి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు హెచ్‌ఎం కే విజయ, ఫిజికల్ డైరెక్టర్ బీ ముఖర్జీ తెలిపారు. బుధవారం వరంగల్‌లోని ఓసిటీ మైదానంలో జరిగిన పోటీల్లో విద్యార్థులు బీ లక్ష్మీప్రసన్న, గూడ చిన్ను ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. శుక్రవారం నుంచి 4 వరకు జగిత్యాలలో జరిగే 11వ రాష్ట్రస్థాయి జూనియర్స్ సాఫ్ట్‌బాల్ బాలికల పోటీల్లో వారు పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను పాఠశాల చైర్‌పర్సన్ అనుముల శ్రీలత, ఉపాధ్యాయులు అభినందించారు.


విద్యార్థులను సన్మానిస్తున్న కరస్పాండెంట్ వన్నాల గోవిందరాజులు, ప్రిన్సిపాల్ ఉమాదేవి

## పదో తరగతి ఫలితాల్లో ఇండియన్ హైస్కూల్ ప్రభంజనం

ఖిలావరంగల్, మే 1 : పుప్పాలగుట్టలోని ఇండియన్ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతిలో ప్రభంజనం సృష్టించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని కరస్పాండెంట్ వన్నాల గోవిందరాజులు, ప్రిన్సిపాల్ వన్నాల ఉమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ వన్నాల వికాస్‌రాజ్ కొనియాడారు. విద్యార్థులు ఆయేషా సనోబార్ 582, ఎస్ జశ్వంత్ 569, ఎన్ విష్ణు 565, డీ కార్తీక్ 564, ఫాతిమా నిక్కత్ 562, ఎం జశ్వంత్ 562, మిస్బాకౌనిన్ 560, సయ్యద్ మోయినోద్దిన్ హుస్సేన్ 588, బీ నందిత 560, జీ వర్షిణి 551 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే, మరో 46 మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో సన్మానించారు.

## కూలిన బావి.. ప్రమాదంలో చెరువు కట్ట


ప్రమాదకరంగా ఉన్న చెరువు కట్ట

గీసుగొండ, మే 1 : మండలంలోని ఊకల్ ఊర చెరువు కట్టకు ఆనుకొని ఉన్న తాగునీటి బావి కూలడంతో కట్టకు ప్రమాదం పొంచి ఉంది. చెరువులో నీళ్లు ఉన్న సమయంలో ఊట వచ్చి బావి కూలిపోతుండడంతో కట్ట సగం మేర ధ్వంసమైందని గ్రామస్తులు తెలిపారు. ఏడాదిగా ఈ విషయం అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వర్షకాలం చెరువు నిండితే కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ చెరువు కట్ట ప్రమాదకర స్థితిలో ఉందని, విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీంతో ఇరిగేషన్ అధికారులు వచ్చి పరిశీలించినట్లు చెప్పారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నర్సంపేట, మే 1: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని మాతృభూమి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ మోహన్‌రావు, విద్యాసంస్థల అధినేత మోతె సమ్మిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ట్రస్టు సంజీవని ఆశ్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా మగ్గం, టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందాలన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్‌కుమార్, మధుమతి, దేవిక, స్వయం కృషి సేవా సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, గిరిగాని సుదర్శన్‌గౌడ్, సంకినేని జ్యోతి, రమాదేవి, లక్ష్మి, షరీఫా పాల్గొన్నారు.

# అకాల వర్షం.. రైతులకు తీవ్ర నష్టం..

**తడిసిన ధాన్యం, మక్కలు**


నర్సంపేట : మార్కెట్‌లో తడిసిన మక్కలను ఊడుస్తున్న రైతు


చెన్నారావుపేట : తడిసిన ధాన్యాన్ని చూపుతున్న రైతు

నర్సంపేట/చెన్నారావుపేట, మే 1 : నర్సంపేటలో గురువారం అకాల వర్షం కురిసింది. ఉరుములతో కూడిన వర్షం రైతుకు తీవ్ర నష్టం కలిగించింది. అన్నదాతను కోలుకోలేని దెబ్బతీసింది. మక్కజొన్న, వరి పంటలకు చెడగొట్టువానతో తీవ్రంగా నష్టం వాటిల్లింది. వర్షానికి నర్సంపేటతో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వ్యవసాయ మార్కెట్‌లో రైతులు ఆరబోసిన మక్కలు, ధాన్యం తడిసిపోయాయి. అలాగే, వర్షానికి మార్కెట్‌లోని మక్కలు కొట్టుకుపోయాయి. వాటిని కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయినా కొట్టుకపోవడంతో రైతులు లబోదిబోమంటూ కన్నీరు కార్చారు. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు కల్లాలు, రహదారుల వెంట మక్కలు, ధాన్యం ఆరబోయగా అవి కూడా వర్షానికి తడిసిపోయాయి. ముత్తోజిపేట శివారు జాతీయ రహదారి పక్కన రైతులు ఆరబోసిన ధాన్యం వర్షానికి తడవడంతో పాటు కొంత ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. చెన్నారావుపేట మండలంలో కూడా అకాల వర్షాలు అన్నదాతలను నిలువునా ముంచాయి. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడవడంతో రైతులు తీవ్రంగా నష్ట పోయారు. మండలంలోని తిమ్మరాయిన్‌పహాడ్ గ్రామంలో వర్షానికి కవర్లు కప్పినప్పటికీ ధాన్యం పూర్తిగా తడిచిపోయింది. కవర్లపై నిలిచిన నీటిని రైతులు తొలగించారు. అకాల వర్షాలతో ధాన్యం తడిచి, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు కొండవీటి ప్రదీప్ కోరారు.